మంచిర్యాల అర్బన్ : ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయవాదులు

హాజీపూర్ : పోలీసులతో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఐజీ సిద్దిఖీ

జైపూర్ : ఎస్టీపీపీలో పాల్గొన్న అధికారులు

దండేపల్లి : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సభ్యులు

హక్కులు, బాధ్యతలు గుర్తుంచుకోవాలి

- భారత రాజ్యాంగ దినోత్సవంలో పలువురు వక్తలు
- రాజ్యాంగంపై సెమినార్లు, అవగాహన, ప్రతిజ్ఞలు, వ్యాసరచన పోటీలు

భారత రాజ్యాంగం.. పౌరులకు హక్కులతో పాటు, బాధ్యతలను కూడా సూచించిందని, అందరూ ఈ విషయాలను గుర్తుంచుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేద్కర్ సారథ్యంలో డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు అవిశ్రాంతంగా శ్రమించి, రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. కాగా, ఆయా చోట్ల రాజ్యాంగంపై సెమినార్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు చేశారు.

- మంచిర్యాల అర్బన్/మంచిర్యాల (ఏసీసీ)/ హాజీపూర్/ మంచిర్యాలటౌన్/లక్షెట్టిపేట/కన్నెపల్లి/చింతలమానేపల్లి/దండేపల్లి/జన్నారం/జైపూర్/మందమర్రి/మందమర్రిరూరల్/రెబ్బెన/బెజ్జూర్/కౌటాల/ కాసిపేట/పెంచికల్‌పేట్/కాగజ్‌నగర్‌రూరల్/ శ్రీరాంపూర్/తాండూర్/బెల్లంపల్లి/ఆసిఫాబాద్ టౌన్/ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్/జైనూర్, నవంబర్ 26

మంచిర్యాల బార్ అసోసియేషన్ హాల్‌లో సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, డీఎల్ఎస్ఏ మంచిర్యాల కార్యదర్శి అర్పితా మారం రెడ్డి, మొదటి అడిషనల్ జేఎఫ్‌సీఎం ఉషనిద్‌వాని, రెండో అడిషనల్ జేఎఫ్‌సీఎం నిరోశ హాజరయ్యారు.

ఐబీ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, సునార్కర్ రాంబాబు, అనపర్తి యువరాజ్, జుమ్మిడి గోపాల్, కొండగొర్ల శ్రీనివాస్, బెడ్డల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ మండలంలోని గుడిపేట 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెటాలియన్ డీఐజీ సిద్దిఖీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమాండెంట్ వెంకట్రాములు, అసిస్టెంట్ కమాండెంట్లు, అడిషనల్ కమాండెంట్లు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఉప్పలయ్య, కమిషనర్ మారుతీ ప్రసాద్, మేనేజర్ విజయ్‌కుమార్, ఆర్వో శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు శంకర్, పోరెడ్డిరాజు, నాయకులు రవీందర్‌రావు, శ్రీనివాస్, శంకర్, కొండాల్‌రావు ప్రతిజ్ఞ చేశారు.

లక్సెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం పట్టణాధ్యక్షుడు తొగరి రాజు, దమ్మ నారాయణ చిప్పకుర్తి నారాయణ, బైరం లింగన్న, తొగరి కాంతన్న, దొంత నర్సయ్య, పెండెం సత్తయ్య, పెరుగు తిరుపతి, బైరం రవి, మినుముల జనార్దన్, రాజు, వేణు, శిల్పతి, శ్రీనివాస్, సన్ని, నరేశ్, సత్తయ్య, రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.

కన్నెపల్లి మండలంలో మాధవరపు నర్సింగారావు, డాగయ్య, సంతోష్, సాయిరాజ్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లిలోని కుమ్రం భీం చౌక్ నుంచి శివాజీ కూడలి వరకు ర్యాలీ తీశారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఏఎస్ఐ యాదవ్, పంచాయతీ కార్యదర్శి అసీఫ్ అలీ, పోలీస్ సిబ్బంది, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాంప్రసాద్, రమేశ్, సాయికుమార్, ప్రశాంత్, వినయ్‌రాజ్, అంజి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సిటిమల భరత్‌కుమార్, ముజాఫర్ అలీఖాన్, మహ్మద్ రియాజుద్దీన్, మున్వర్ అలీఖాన్, ముత్యం సతీశ్, గోపి సత్యనారాయణ, కే లక్ష్మణ్, ప్రభుదాస్, కొత్త శ్రీనివాస్, రాజు నోముల, హజార్ పాల్గొన్నారు.

జైపూర్ సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, సీఎంవోఏఐ సెక్రటరీ సంతోష్, గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ తుకారాం, పర్సనల్ అధికారి ఠాకూర్ మోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి మున్సిపల్ కార్యాలయం, సింగరేణి పాఠశాల వద్ద మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ ఎం సుమతి, ఆర్ఐ కృష్ణప్రసాద్, ఏఈ సందీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీ శ్యాంసుందర్, సిబ్బంది శ్రీనివాస్, రాణి, సమీర్, వసంత్, రాజ్‌కుమార్, మెప్మా టీఎంసీ రఘురాం, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్యాంబాబు, సిస్టం మేనేజర్ శిరీశ్, ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాంబాబు, నేరువట్ల శ్రీనివాస్, నర్సోజీ, దాసరి రామన్న, బండారి రవి, రాజు, రంజిత్ కుమార్, కోడం శ్రీనివాస్, దుర్గయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం దేవేందర్, ఎస్‌వో టూ జీఎం విజయ్‌ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంవోఏఐ కోశాధికారి సుధారాణి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీవైపీఎం ఆసీఫ్, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందమర్రి మండలంలో తహసీల్దార్ సతీశ్‌కుమార్, అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఆదర్శ పాఠశాలలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్జీవో దేవరాజ్ మాధవన్, వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాస్, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి బయ్యమొగిలి, ఏరియా ఎస్‌వో టూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్ పాల్గొన్నారు.

బెజ్జూర్ మండలకేంద్రంతో పాటు ఆయా జీపీ కార్యాలయాల్లో ఎంపీడీవో గౌరి శంకర్, బుద్ధవిహార్ నాయకులు రాచకొండ శ్రీవర్ధన్, దుర్గం దేవాజీ, మాజీ ఎంపీపీ బస్కర్‌కార్ విశ్వనాథ్, ఐకేపీ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పొర్తెటి శ్రీదేవి, కార్యదర్శి తుకారాం, రాచకొండ శ్రీవర్ధన్, తిరుపతి, హకీం, జావీద్, ఉపాధి హామీ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కౌటాల ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈవో హన్మంతు, ఉపాధ్యాయులు గణపతి, శ్రీనివాస్, మహేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సప్దర్, సూపరింటెండెంట్ ఆకుల లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కే తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు. దేవాపూర్ జడ్పీ పాఠశాలలో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, హెచ్ఎం రాథోడ్ రమేశ్, ముఖ్య సలహాదారు మద్దిలేని చిన్న భీమయ్య, ఉపాధ్యాయులు అంజత్ పాషా, లచ్చన్న, రమేశ్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ మండలం ఎలుకపల్లి జీపీ, ఎల్లూరు ఆశ్రమ, పాలు పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆల్బర్ట్, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎఫ్ఆర్వో అనిల్ కుమార్, అధికారులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని సీనియర్ సిటిజన్ కార్యాలయం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, పురుషోత్తం, రమణయ్య పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు, ఎస్సీ లైజన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఏజీఎం మురళీధర్, డీవైజీఎం చిరంజీవులు, ఇన్‌చార్జి డీవైజీఎం రాజేశ్వర్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, సీనియర్ పీవో కాంతారావు పాల్గొన్నారు.

తాండూర్ తహసీల్ కార్యాలయ ఆవరణలో మండల ప్రత్యేకాధికారి కట్కం అంజయ్య, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, డీటీ వీవీఆర్ కేడీ ప్రసాద్, ఎంఈవో మల్లేశం, ఎంపీవో అనిల్‌కుమార్, గిర్దావార్లు సీహెచ్ అంజన్‌కుమార్, ఎజాజుద్దీన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వినోద్, చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆవుల అంజయ్య, లెక్చరర్లు ఎడ్ల సోమయ్య, కృష్ణవేణి, గురుపాదం, లక్ష్మణ్, కరుణాకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఓంకార్ కృష్ణ, ఉపాధ్యాయులు ప్రవీణ్ బాబు, గణేశ్, సంతోష్, తిరుపతి, తిరోజ, కార్తీక్, శాలిని మాన్కు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండీ అహ్మద్, సభ్యులు జాకీర్ హుస్సేన్, పవన్, మన్సూర్, ముజాహిద్, గౌస్ ఖాన్, షఫీ, సమీర్ ఖాన్, మతీన్ ఉన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి జక్కన్న, రైతు సంఘం అధ్యక్షుడు మారుతి, జిల్లా కార్యదర్శి తిరుపతి, మాలి సంఘం అధ్యక్షుడు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి పాల్గొన్నారు.

జైనూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు కాంబ్లే బాబాసాహెబ్, కాంబ్లె బావుసాహెబ్, కాంబ్లె నాగోరావ్, భుతాడె వెంకటి, కాంబ్లె అశోక్, సిద్ధార్థ్ సొన్‌కాంబ్లె, శ్యామ్ భండారె, గారుళే కేశవ్, మాంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు మవాడే దత్తా, మెస్రం లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.

మందమర్రి : జీఎం కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

తాండూర్ : తహసీల్ కార్యాలయం వద్ద..

రెబ్బెన : మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

ఆసిఫాబాద్ టౌన్ : పీటీజీ గిరిజన గురుకులంలో..

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

నేను కొంచెపు గంగాధర్ తండ్రి సాయన్న, నివాసం: ఇ.నెం.4-401, వానల్‌పాడ్, మం॥ భైంసా, జి॥ నిర్మల్, తెలంగాణ. నా యొక్క పాస్‌పోర్ట్ నెం. H8630650 తేది: 11-11-2024 రోజున వానల్‌పాడ్ నుండి భైంసాకు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

Cell:9515904654

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 26 : అస్పిరేషనల్ జిల్లా కార్యకలాపాల్లో భాగంగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర ప్రభారి రజత్ కుమార్ సైనీ అస్పిరేషనల్ జిల్లా కార్యకలాపాల్లో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణం, గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు చలి తీవ్రత దృష్ట్యా వేడి నీటిని అందించేందుకు గీజర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా, శుద్ధజలం అందని గ్రామాల్లో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గిరిజనుల సంక్షేమ, అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డీఆర్డీవో దత్తారాం, జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంపూర్ణత అభియాన్ జిల్లా సమన్వయకర్త మణివేలు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, నవంబర్ 26 : కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ జీపీ భవన నిర్మాణ పనులను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, డీఆర్డీవో దత్తారాంతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్‌లో రాజ్యాంగ దినోత్సవం, ఉపాధి హామీ గ్రామ సభలో వారు పాల్గొన్నారు. అనంతరం ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. సీఈవో లక్ష్మీనారాయణ, డీపీవో భిక్షపతి, డీపీఎం రామకృష్ణ, ఎంపీడీవో రమేశ్, ఏపీవో బుచ్చన్న, ఈసీ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

నస్పూర్, నవంబర్ 26 : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సర్వే వివరాల నమోదు కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి రోజూ కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేయాలని, నిర్లక్ష్యం చేయవద్దని ఆపరేటర్లకు సూచించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

దేశ పౌరులకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే గొప్ప శాసనం రాజ్యాంగమని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

జిల్లాలో 315 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, సంబంధిత నగదు వారి ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ప్రతిపాదించిన 326 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 315 కేంద్రాల ద్వారా 2,710 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 121 మంది రైతుల ఖాతాల్లో రూ.1.83 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమావేశం

కాసిపేట, నవంబర్ 26 : కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సప్దర్ అలీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల అధ్యక్షులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోలేటి స్వామి, మైదం రమేశ్, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, జూనియర్ సహాయకులు తిరుపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో బుధ, గురువారాల్లో నిర్వహించే జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మానక్, బాల వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతం చేయాలని ప్రత్యేక కమిటీలకు ఇన్‌చార్జి డీఈవో యాదయ్య సూచించారు. వివిధ కమిటీ బాధ్యులతో మంగళవారం వైజ్ఞానిక ప్రదర్శనల సన్నాహక సమావేశం నిర్వహించారు. సుమారు 400 మంది విద్యార్థులు, గైడ్ టీచర్లు తమ ప్రాజెక్టులతో పాల్గొని నూతన ఆవిష్కరణలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, స్థానిక ఎంఈవో ఆర్ సుభాష్, జిల్లాలోని ఎంఈవోలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్వారీలో 29న ట్రెక్కింగ్

హాజీపూర్, నవంబర్ 26 : జిల్లా ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఎంసీసీ క్వారీలో 29వ తేదీన ట్రెక్కింగ్ నిర్వహిస్తున్నట్లు రేంజ్ ఆఫీసర్ అత్తె సుభాష్ తెలిపారు.12 ఏళ్లలోపు పిల్లలకు ఆ రోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. పాల్గొనేవారు రూ.100 ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మొత్తంగా 4 కిలోమీటర్లు ట్రెక్కింగ్ నిర్వహిస్తున్నామని, మొదట రిజిస్ట్రేషన్ చేయించుకున్న 30 మంది మాత్రమే అర్హులని వివరించారు. ఉదయం 8 గంటలకు క్వారీలోని దుర్గాదేవి గుడి వద్ద రిపోర్టు చేయాలని, యూత్ హాస్టల్ అసోసియేషన్ గైడ్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు ట్రెక్కింగ్‌లో పాల్గొనేవారు వారి తల్లితండ్రులు లేదా టీచర్లతో పాల్గొనాలని సూచించారు.

మహాసభల కరపత్రాల విడుదల

హాజీపూర్/నస్పూర్, నవంబర్ 26 : ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల ప్రథమ మహాసభల కరపత్రాలను మంగళవారం మంచిర్యాల అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఎదురుగా బిర్లాసైన్స్ సెంటర్‌లో 29న జరుగనున్న దళిత, గిరిజన జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టులు శ్రీనివాస్, సమ్మయ్య, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్‌గా సాయికృష్ణ

పెంచికల్ పేట్, నవంబర్ 24 : మండల కేంద్రంలోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన చిందం జనార్దన్-శకుంతల దంపతుల పెద్ద కొడుకు సాయికృష్ణ సోమవారం రాత్రి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన ఫలితాల్లో ఎకనామిక్స్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. ఇప్పటికే ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికై, బుధవారం శిక్షణ పూర్తి చేసుకొని ఐదురోజుల క్రితం ఇంటికి వచ్చాడు. సాయికృష్ణ పదోతరగతి వరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ (సీఈసీ) నార్నూర్ ట్రైబల్ వెల్ఫేర్‌లో, డిగ్రీ (బీఏ, హెచ్ఈసీ) ఖైరతాబాద్ ప్రభుత్వ కళాశాలలో, పీజీ (ఎకనామిక్స్) ఉస్మానియాలో 2019లో పూర్తి చేశారు. మండల అధికారులు, నాయకులు, యువకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

ఉద్యోగుల సమస్యలపై చర్చ

హాజీపూర్/ సీసీసీ నస్పూర్, నవంబర్ 26 : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి కోరారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షుడు, టీజీఈ జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ను మంగళవారం ఆయన కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తీసుకరావాలని, 317 జీవో బాధితుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేసేలా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, తదితరులున్నారు.

కోలుకుంటున్న గొర్రెలు

హాజీపూర్, నవంబర్ 26 : మండలంలోని నంనూర్ గ్రామంలో వడ్లు తిని 64 గొర్రెలు మృతి చెందగా, మరో 10 గొర్రెల పరిస్థితి విషమంగా ఉన్న విషయం విదితమే. కాగా, ఉన్న గొర్రెలకు మంగళవారం మండల పశు వైద్యాధికారి శాంతి రేఖ పరిశీలించి టీకాలను వేశారు. ప్రస్తుతం గొర్రెలు కోలుకుంటున్నాయని ఈ సందర్భంగా వైద్యాధికారి తెలిపారు.

ఎక్స్ రే ప్లాంట్ ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న మల్రాజు శ్రీనివాసరావు

రెబ్బెన, నవంబర్ 26 : బెల్లంపల్లి ఏరియా గోలేటిటౌన్‌షిప్‌లో గల పిరియాడికల్ మెడికల్ ఎగ్జామినేషన్ (పీఎంఈ) సెంటర్‌లో ఎక్స్ రే ప్లాంట్ ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గోలేటిటౌన్‌షిప్ గల పీఎంఈ సెంటర్ వద్ద మంగళవారం మాట్లాడారు. రెండేళ్ల క్రితం కార్మికులకు మెడికల్ టెస్టులు నిర్వహించే సెంటర్‌ను గోలేటిలో ప్రారంభించినట్లు తెలిపారు. ఆరు నెలల నుంచి ఎక్స్ రే మిషన్ పనిచేయకపోవడంతో వినికిడి టెస్టింగ్ కోసం అంబులెన్స్‌లో బెల్లంపల్లికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు ఓరం కిరణ్, మాంతు సమ్మయ్య, ఏరియా నాయకులు అనుమండ్ల సత్యనారాయణ, ఖైరిగూడ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి మారిన చందర్ ఉన్నారు.

సమయపాలన పాటించాలి

బెల్లంపల్లి, నవంబర్ 26 : వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. రడగంబాలబస్తీ దవాఖానను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, మందుల గదిని పరిశీలించారు. రోగులతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సుమంత్‌రెడ్డి, సుమలత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, నవంబర్ 26 : వైద్యాధికారి కార్యాలయంలో ప్రజారోగ్యం-కుటుంబ సంక్షేమంపై ప్రభుత్వం అందించిన కరపత్రాలను డీఎంహెచ్‌వో విడుదల చేశారు. వైద్యులు అనిత, సీతారామరాజు, కాంతారావు, విశ్వేశ్వర్ రెడ్డి, ప్రశాంతి, సుమన్, కృపాబాయి, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం'

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/నస్పూర్, నవంబర్ 26 : ఎన్నికల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల కలెక్టర్లు వెంకటేశ్ ధోత్రే, కుమార్ దీపక్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిందని, ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని పేర్కొన్నారు.

శైలజ కుటుంబానికి న్యాయం చేయాలి

కన్నెపల్లి, నవంబర్ 26 : వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలని మాలీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెండె సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థులు మృతి చెందుతున్నారని, వారికి సరైన ఆహారం అందించడం లేదని పేర్కొన్నారు. శైలజ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నస్పూర్, నవంబర్ 26 : శైలజ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, అభినవ్ డిమాండ్ చేశారు. విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదన్నారు. నాయకులు సుమంత్, అంజి, రాహుల్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, నవంబర్ 2 : శైలజ మృతి పభుత్వ హత్యేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ఆరోపించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు.

బెల్లంపల్లి, నవంబర్ 26 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకుల పాఠశాలలు మృత్యుకుహరాలుగా మారాయని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ విమర్శించారు. శైలజ కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి సంఘం నాయకులను విడుదల చేయాలన్నారు.

అరెస్ట్ అయిన నాయకులకు మద్దతు

రెబ్బెన, నవంబర్ 26 : రెబ్బెన పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, బీఆర్ఎస్ నాయకుడు తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, అప్పును ప్రివెన్షన్ అరెస్ట్ పేరుతో కాగజ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, వారిని కలిసి, మద్దతు తెలిపినట్లు బీఆర్ఎస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ తెలిపారు. కలుషిత ఆహారం తిని చికిత్స పొందుతు మృతి చెందిన విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్తున్న క్రమంలో అరెస్ట్ చేశారని విమర్శించారు.

రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 26 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఫ్లై ఓవర్ వద్ద సోమవారం రాతిర జరిగిన రోడ్డు ప్రమాదంలో రామకృష్ణపూర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి బరతపు తిరుపతి (31) మృతి చెందినట్లు ఎస్ఐ రాములు తెలిపారు. సోమవారం రాత్రి మంచిర్యాల కాలేజ్‌రోడ్డులో తల్లిగారి ఇంటి వద్ద ఉన్న తన భార్య సోనియాకు ఆరోగ్యం బాగో లేకపోవడంతో చూసేందుకు వస్తున్న క్రమంలో బైకు అదుపుతప్పి కిందపడిపోయాడు. తలకు తీవ్రగాయాలవడంతో స్థానికులు ప్రైవేటు దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. తిరుపతికి రెండున్నరేండ్ల పాప ఉంది. తమ్ముడు రాకేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విజయవంతం చేయండి

మందమర్రి, నవంబర్ 26 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్‌లో 29న నిర్వహించనున్న సమగ్ర కుల గణన ముగింపు సభకు జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేశ్, మందమర్రి పటణాధ్యక్షుడు సకినాల శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈ సభకు జాతీయ అధ్యక్షుడు జాదుల శ్రీనివాస్ గౌడ్, ముఖ్య నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. నాయకులు పోలు శ్రీనివాస్, బత్తుల సతీశ్‌బాబు, కడారి శ్రీనివాస్, దేవులపల్లి ప్రభాకర్, బద్దె సాగర్, కుదిరె అంజయ్య, బేర వేణుగోపాల్ రావు, రాజు, నర్సోజీ, గాండ్ల సంజీవ్, పోలు సంపత్, సత్యనారాయణ, గట్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, నవంబర్ 26 : బీసీ చైతన్య సభను విజయవంతం చేయాలని ఆ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంటేశ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. నేరెళ్ల వెంకటేశ్, నర్సయ్య, శంకర్, బొలిశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రెబ్బెన/తాండూర్, నవంబర్ 26 : బెల్లంపల్లి ఏరియాలోని ఏరియా స్టోర్స్‌లో మంగళవారం కాంట్రాక్టు కార్మికుల ఇన్‌చార్జి, కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంగెం ప్రకాశ్ రావు, ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ బాయిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఏరియా కార్యదర్శి చంద్రకుమార్, బూర శ్రీనివాస్, మిట్టపల్లి కుమారస్వామి, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గోలెం గట్టయ్య, పిట్ కార్యదర్శి తిరుపతి, మాజీ పిట్ కార్యదర్శి కోటి, పార్వతి, సత్తయ్య, రవి, శంకర్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా నిర్వహించాలి

నస్పూర్, నవంబర్ 26 : ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఢిల్లీ నుంచి మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షాసమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 8012 కొనుగోలు కేంద్రాల ద్వారా 24.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 3.95 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,693 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ మోతీలాల్, అధికారులు బ్రహ్మారావు, కిషన్, గణపతి, సత్యం, వెంకటేశ్వర్ రావు, శ్రీకళ.., కుమ్రం భీం ఆసిఫాబాద్ నుంచి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, డీఆర్డీవో దత్తారాం తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

రెబ్బెన, నవంబర్ 26 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి, మదారంటౌన్‌షిప్‌లలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించనున్న బ్యుటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, డీటీపీ, స్పోకెన్ ఇంగ్లిష్, యోగా కోర్సుల కోసం శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు డిసెంబర్ 2వ తేదీ సాయంత్రం 5గంటల లోపు గోలేటి జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్‌లో సేవా సమితి కోఆర్డినేటర్‌కు దరఖాస్తులు అందించాలని సూచించారు.